1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | మే 20, 2024 | www.navatelangana.com

వృత్తి విద్యా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని సెట్విన్ ప్రభుత్వ సంస్థ ద్వారా వివిధ వృత్తి విద్యా కోర్సులకు దరఖాస్తులను కోరుతున్నట్లు సెట్విన్ కో-ఆర్డినేటర్ సయ్యద్ మొహిజోద్దిన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డీసీఏ, పిజిడిసిఏ, టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, మెహెంది కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ తీసుకుంటున్న వారికి ఉచిత స్టడీ మెటీరియల్‌తో పాటు కోర్స్ ఫీజులో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తామన్నారు. కోర్స్ పూర్తి చేసిన తర్వాత సెట్విన్ ప్రభుత్వ సంస్థ ద్వారా ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7386180456, 7989199121 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఆసక్తి కళ యువత ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని సూచించారు.

ఎండలోనే నిరీక్షణ

- **బస్టాండ్ నిర్మాణం పూర్తికాకపోవడంతో ప్రయాణికుల ఇక్కట్లు**


నవతెలంగాణ-ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న నూతన బస్టాండ్ నిర్మాణం పనులు ప్రారంభించి సంవత్సరకాలం దాటినప్పటికీ ఇంకా నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఇటు ఎండతో పాటు ఇటీవల వర్షాలు కురవడంతో నిలువ నీడ లేకుండా పోతోంది. దుకాణాల షెడ్లు, చెట్లను చూసుకుంటూ నీడ వెతుకుంటున్నారు. రోడ్డు పక్కన తాత్కాలికంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్డు కింద ప్రయాణికులు వేచి ఉంటూ అది సౌకర్యవంతంగా లేకపోవడంతో ఎండ తీవ్రతకి అల్లాడిపోతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.



కౌన్ బనేగా.. టీయూ వీసీ..?



- **ఇప్పటి వరకు 135 దరఖాస్తులు**
- **బోధన, పరిశోధన, అకడమీక్ ఉన్నవారికా.. లేకా లాబీయింగ్ చేసే వారికా?**
- **ఈసారి మహిళకు అవకాశం దక్కేనా..**

రాష్ట్రంలో 9 యూనివర్సిటీల వీసీల కాలపరిమితి ఈ నెల 21తో ముగియనున్న విషయం తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ (వీసీ)లను నియమించడానికి సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసింది. కాగా జిల్లాలోని టీయూకు వీసీ కోసం దరఖాస్తులు చేసుకున్న పలువురు ప్రొఫెసర్లు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్రం పేరుతో నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో ఏర్పాటు చేసిన తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కోసం ఇప్పటి వరకు 135 మంది ప్రొఫెసర్లు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈసారి ఎవరికి అవకాశం ఇస్తుందో ? ఏ వర్గానికి అవకాశం ఇస్తుందో ? అన్న చర్చ మాత్రం యూనివర్సిటీలో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో పని చేసిన పలువురు వీసీలపై అనేక ఆరోపణలు వెల్లువెత్తిన విషయం విధితమే. కొంతమంది వీసీలు కొన్ని ఆర్థిక పరమైన అంశాలపై ఈసీ అనుమతులు లేకపోయినా ఉత్తర్వులు జారీ చేయడం పట్ల విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనలు సైతం చేపట్టారు. పలువురు వైస్ ఛాన్సలర్ పై అనేక విమర్శలు, ఆరోపణలు వచ్చిన అనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టాలేదనే విమర్శలు అనేకంగా ఉన్నాయి. ఇదే కాకుండా అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల కోసం లక్షలు వసూలు చేసి విద్యార్థుల ఆందోళన క్రమంలో మిన్నకుండి పోయారు. వైస్ ఛాన్సలర్ పోస్టు కోసం వైస్ ఛాన్సలర్ కలలు గంటున్న కొందరు ప్రొఫెసర్లు, రిటైర్మెంట్ అయిన ప్రొఫెసర్లు ఆర్థికంగా పెట్టు బడులు పెట్టి దానికి రెండింతలు ఎక్కువ సంపాదించు కోవచ్చనే దూరశతో ఉన్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. గతంలో లాగా కాకుండా టీయూ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే వారిని గుర్తించి ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

కంటికి నిద్రలేదు.. జోరుగా లాబీయింగ్..?

టీయూలో గత మూడు నెలల నుంచి ఓయూ ప్రొఫెసర్లు వీసీలుగా అయ్యేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులతో పాటు బాడ నాయకులు, చివరికి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలతో లాబింగ్ చేసుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మరికొందరు తమ సామాజి వర్గానికి చెందిన వారితో, ఇంకొందరు బ్యూరోక్రాట్స్‌తో మరికొందరు తమ పరిచయాలు ఉపయోగించి వీసీలుగా అయ్యేందుకు పావులు కదుపుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

18 ఎళ్ళలో మహిళకు నో ఛాన్స్..

2006లో తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు మహిళా వైస్ ఛాన్సలర్‌గా ఏ ఒక్కరూ ఇప్పటికీ అ అవకాశం రాలేదు. ఈసారి తెలంగాణ యూనివర్సిటీ లో ప్రొఫెసర్లుగా బాధ్యతలు నిర్వర్తించి పదవీవిరమణ చేసిన అత్తర్ సూల్తాన, యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ గా చేసి వివాదం లేకుండా గత నేతల్లోనే పదవి విరమణ చేసిన ప్రొఫెసర్ నసీం సైతం ఈ సారి వైస్ ఛాన్సలర్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరే కాకుండా మహిళా కోటాలో ప్రస్తుతం పరీక్ష ల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ అరుణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరతి, మాజీ రిజిస్ట్రార్ విద్యవర్ధిని తోపాటు తదితరులు దరఖాస్తులు చేసుకున్న వారిలో ఉన్నారు.

యూనివర్సిటీలో సగం కాలం ఇంచార్జీ లతోనే

2006లో తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు చేసి 18ఎళ్ళు గడిచిపోయింది. దిని లో దాదాపు సగభాగం రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ లు ఉండగా, సగభాగం ఇంచార్జీ ల పాలనే కోన సాగించారు.

దినిలో ప్రొఫెసర్ కాశీరం, ప్రొఫెసర్ అక్బర్ అలీ ఖాన్, ప్రొఫెసర్ సాంబయ్య, ప్రొఫెసర్ రవీందర్ గుప్తా లను ప్రభుత్వలు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ లుగా నియమించారు. దీనిలో రవీందర్ గుప్తా ఎసిబికి పట్టుబడ్డారు. రవీందర్ గూప్త హయాంలోనే యూనివర్సిటీ లో అవుట్ సోర్సింగ్ నియామకాలు, తనిఖీలు, అడ్డగోలుగా పదోన్నతులు, డాక్టర్ పట్టాలపై ఇతర అబివృద్ధి విషయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఎక్కువగా చోటు చేసుకున్నాయి. ఇన్ని అవినీతి ఆరోపణలు వచ్చిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలేదనే విమర్శలు వ్యక్తం అయ్యాయి. మిగిలిన ముగ్గురు తమ ముడేళ్ళ పదవి కాలాన్ని పూర్తిగా చేపట్టారు.

ఇంచార్జీ వైస్ ఛాన్సలర్‌లు..

లింగమూర్తి, తిరుపతి రావు, పార్థసారథి, అనిల్ కుమార్, నీతు కుమారి ప్రసాద్, వాకటి కరుణ, ప్రస్తుతం బుర్ర వెంకటేశం ఇంచార్జీ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన వారిలో ఉన్నారు. దీనిలో ఇతర యూనివర్సిటీ లకు చెందిన వైస్ ఛాన్సలర్ లు, ఐఎఎస్ అధికారులు ఉన్నారు. వీరు రెగ్యులర్ కాకపోవడంతో ఎద్దైన అత్యవసరంగా ఉన్నప్పుడే యూనివర్సిటీ కి ఎప్పుడో ఒకప్పుడు ఇలా వచ్చి అలా వేళ్లే వారని విద్యార్థులు పేర్కొన్నారు. ఎద్దైన అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్‌కు యూనివర్సిటీ అధికారులు వెళ్లి పనులు చేయించుకుని వచ్చేవారు. ఒక్కో ఐఎఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు ఉండటంతో యూనివర్సిటీపై దృష్టి కేంద్రీకరించే సమయం దొరకక పోవడంతో యూనివర్సిటీకి రాలేకపోయారని అధికారులు వివరించారు.

ఇప్పటి వరకు వైస్ ఛాన్సలర్లు..

నల్గురు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ లలో ప్రొఫెసర్ కాశీరం, ప్రొఫెసర్ సాంబయ్య ఎస్సీ కెటగిరికి చెందిన వారుండగా, ఒసి గా ప్రొఫెసర్ అక్బర్ అలీ ఖాన్, రవీందర్ గుప్తా ఉన్నారు. ఇంచర్జి వైస్ ఛాన్సలర్ లుగా ఉన్న లింగ మూర్తి, తిరుపతి రావు, పార్థసారథి, అనిల్ కుమార్, నీతు కుమారి ప్రసాద్, వాకాటి కరుణా,బుర్ర వెంకటేశం లు బిసి కెటగిరికి చెందిన వారు వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టారు.

ఎస్టీలకు అందని ద్రాక్షగా వీసీ.. ?

ఇప్పటికే పలుమార్లు ఎస్సీ, ఓసీలు, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రొఫెసర్లు వైస్ ఛాన్సలర్‌లుగా పని చేశారు. 2006లో తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు అవకాశం రాని ఎస్టీ సామాజిక వర్గాలకు వీసీ అవకాశం అందని ద్రాక్షగా మారింది. మరి ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి ఈ వర్గానికి అవకాశమిస్తుందా? లేదా వేచి చూడాల్సిందే మరి ?

బోధన, పరిశోధన, అక్కడమీక్ ఉన్నవారికా ? లేకా లాబీయింగ్ చేసే వారికా ?

ఈసారైనా మంచి అకాడమిక్ పాఠ్యాంశ బోధన, పరిశోధన అనుభవంతో పాటు స్థానికంగా ప్రొఫెసర్లను, విద్యార్థులను, ఉద్యోగులు, కలుపుకుపో యి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి తలనొప్పులు లేకుండా సమస్యలు అక్కడే పరిష్కరిస్తూ, సర్దుకుని పోయి వివాద రహితులకు వీసీలుగా అవకాశం ఇవ్వాలని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి యూనివర్సిటీ ల నుంచి వ్యతిరేకత వస్తుందని పలు విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవన్నీ గమనంలో ఉంచుకోవాలని, ఆర్థిక ప్రలోభాలకు గురి చేసే వారికి కాకుండా హుందా తనంగా ఉండే వారికి వీసీలుగా అవకాశం ఇవ్వాలని ప్రొఫెసర్ లు, విద్యార్థులు, ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. నియంతలు, షాడోలు, కాకుండా యూనివర్సిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటివరకు తెలంగాణ యూనివర్సిటీ లో కాంగ్రెస్ పార్టీ ఐడియాజి అంతగా లేదని.. కోందరు ప్రొఫెసర్స్ మాత్రమే ఉన్నారని తెలిసింది. వారు తమకు కూడా అవకాశం వస్తుందని వారి వంతు ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. కేంద్రంలో బీజేపీ అన్ని యూనివర్సిటీ, యూజీసీ, పరిశోధన సంస్థల్లో వారి వారి సానుభూతి పరులు, అనుబంధ సంస్థల వారికి అగ్ర తాంబులం ఇవ్వడమే కాకుండా సెంట్రల్ యూనివర్సిటీల్లో కూడా ప్రొఫెసర్లుగా అవకాశాలు పుష్కలంగా ఇచ్చారు. మరి కాంగ్రెస్ కూడా తమ ఐడియాజి సానుభూతి పరులకు అవకాశం ఇస్తుందో లేక వేరే వారికి ఇస్తారో వేచి చూడాల్సిందే.

సదరం.. ఇక నిరంతరం

- **సర్టిఫికేట్ జారీ ప్రక్రియ నిరంతరం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం**
- **స్లాట్‌బుకింగ్, క్యూ బాధలు తప్పాయంటూ వికలాంగుల హర్షం**

నవతెలంగాణ-బోధన్

సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ ఇక నిరంతరం కొనసాగనుంది. గతంలో పరిమిత సంఖ్యలో స్లాట్లను కేటాయించి, ముందుగా బుక్ చేసుకున్న వారికి మాత్రమే వికలాంగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేవారు. దివ్యాంగుల సమస్యలపై సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వం సదరం క్యాంపుల స్లాట్ బుకింగ్ విషయంలో వెసులుబాటు కల్పించింది. ఇక నుంచి ధ్రువీకరణపత్రాలను పొందేందుకు దివ్యాంగులు ఎప్పుడైనా మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. మీ సేవ కేంద్రాల్లో సదరం క్యాంపు పోర్టల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. స్లాట్ బుకింగ్ తరువాత నిర్ణీత తేదీన జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తే అక్కడ నిర్ధారణ పరీక్షలు ని ర్వహించి అర్హులకు ధ్రువీకరణపత్రాలు అందజేస్తారు.

నిరీక్షణ తప్పినట్టే..

గతంలో దివ్యాంగులతోపాటు వారి సహాయకులు స్లాట్ బుకింగ్ కోసం మీ సేవ కేంద్రాల వద్ద గంటల తరబడి పడిగాపులు పడేవారు. ప్రతి నెలా మూడు నిర్ణీత తేదీల్లోనే సదరం సర్టిఫికెట్లను జారీ చేసేవారు.ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయంతో స్లాట్ బుకింగ్ కు ఎల్లప్పుడు అవకాశం లభించనుంది. ఇకపై మీ సేవా కేంద్రాల వద్ద వేచిఉండే పరిస్థితులు తప్పాయని వికలాంగు లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కేవలం ఒక్కో క్యాంపునకు 150 మందికి ఇలా మొ త్తం మూడు క్యాంపుల్లో 450 మందికి సర్టిఫికెట్లను జారీ చేసేవారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సదరం సర్టిఫికెట్ల కోసం నిరీక్షణ తప్పినట్లేనని దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సదరం సర్టిఫికెట్ల జారీకి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందని, సర్టిఫికెట్లను జారీ చే యడంతో పాటు అర్హత ఉన్న వారికి పింఛన్లను మంజూరు చేయాలని దివ్యాంగులు డిమాండ్ చేస్తున్నారు. స్లాట్ బుకింగ్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని, క్యాంపుల్లో దివ్యాంగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా వెంటది వెంటనే సర్టిఫి కెట్లను జారీ చేయాలని వారు కోరుతున్నారు.

టీఎస్ కాదు.. ఇక టీజినే

- **అన్ని బోర్డులపై మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ : కలెక్టర్‌లు**

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి



తెలంగాణ సంక్షిప్త పదాన్ని 'టీఎస్' బదులుగా 'టీజీ'గా మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్‌లు రాజీవ్‌గాంధీ హనుమంతు, జితేశ్ వి పాటిల్ ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. జిఓలు, నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్‌లలో టీజీగా ఉండాలని, ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఆటనామస్ విభాగాలన్నీ దీనిని పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది అని పేర్కొన్నారు.

తెలంగాణలో ఇప్పటివరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమితమైన టీజీ నిబంధన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాలకు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తక్షణమే ఇది అమల్లోకి వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు ఇకపైన టిఎస్ అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా టిజి అని మార్చుకునేల మే 30వ తేదీన డెడ్ లైన్‌గా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికి ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. వెబ్‌సైట్లతో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, రిపోర్టుల్లో ఇకపైన టీజీ పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం టీజీ అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పు ను అన్ని విభాగాలూ అమ ల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టె మెంట్ల కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పర్యవేక్షించా లని సీఎస్ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నా రని తెలిపారు.

టీజీ అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని అధికారులు వాడే లెటర్ హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్‌లు, నేమ్ బోర్డులు, వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారని పేర్కొన్నారు. దీంతో ఇప్పటివరకూ టీఎస్పీఎస్సీ (తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్), టీఎస్ఆర్టీసీ (తెలంగాణ స్టేట్ ఆర్‌టీసీ) తదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టీజీపీఎస్సీ, టీజీఆర్టీసీ అని మార్చుకోవాలని సూచించారు. అన్ని కార్యాలయాల్లో టీఎస్‌కు బదులు టీజీగా మార్చి 26వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని శాఖల అధికారులను ఆదేశించారు.

సమసమాజ నిర్మాణమే సుందరయ్య ఆశయం

- **39వ వర్థంతిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సమసమాజ నిర్మాణమే సుందరయ్య ఆశయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అన్నారు. సుందరయ్య 39వ వర్థంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సమావేశం నిర్వహించి మాట్లాడారు. దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతల్లో ఒకరైన పుచ్చలపల్లి సుందరయ్య దోపిడీ లేని సమసమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారని, కమ్యూనిస్టు పార్టీ ద్వారా మాత్రమే అవన్ని సాధ్యమని అందుకు వర్గ పోరాటాలు నిర్మించారరి గుర్తు చేశారు. ఈ వ్యవస్థను మార్చినప్పుడే అది సాధ్యమవుతుందని అందుకోసం కమ్యూనిస్టు పార్టీ నిర్మించి, దాంతో పాటు వ్యవసాయ కార్మిక సంఘాన్ని, రైతాంగ ఉద్యమాన్ని, కార్మిక ఉద్యమాలను నిర్మించటంలో తను ప్రధాన భూమిక పోషించారని గుర్తుచేశారు. వెట్టి చాకిరి, బానిస వ్యవస్థకు వ్యతిరేకంగా భూస్వాములకు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి లక్షలాది ఎకరాల భూములను భూస్వాముల నుండి స్వాధీనం చేసుకుని పేదలకు పంచడంలో కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి ఈ వ్యవస్థను ఏకతాటి మీదికి తీసుకురావడంలో ఆయన కృషి నేటికీ ఆదర్శంగా ఉందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పనిచేసి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకట్ రాములు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు వై. గంగాధర్, సుజాత, విగ్నేష్, సిర్ప లింగం, నగర నాయకులు కటారి రాములు, నరసయ్య, అనసూయమ్మ, అనిత, ఉద్ధవ్, దీపిక, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపిఐ(ఎం) నాయకులు

5 రోజుల్లో 95 శాతం ధాన్యం కొంటాం

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

నవతెలంగాణ-రామారెడ్డి

వచ్చే 5 రోజుల్లో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు 95 శాతం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మండలంలోని పోసానిపేట్, గిద్ద వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌తో కలిసి పరిశీలించారు. ధాన్యంలో తేమ, తదితర సమస్యలపై రైతులతో మాట్లాడి తెలుసుకొని, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జితేశ్ వి పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో 350 కొనుగోలు కేంద్రాల్లో 46వేల 613 మంది రైతుల నుండి రూ 576 కోట్ల విలువగల, 2.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతు ఖాతాల్లో రూ 504 కోట్ల జమ చేశామని తెలిపారు. 200 కేంద్రాల్లో పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రెండు రోజుల్లో 30 కేంద్రాల్లో, నాలుగు రోజుల్లో 40 కేంద్రాల్లో, నెల చివరినాటికి రైతు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని తెలిపారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మల్లికార్జున బాబు, తహసిల్దార్, ఉపతహసిల్దార్, సీఈఓ బైరయ్య, రైతులు తదితరులు ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

జగదాంబ ఆలయ వార్షికోత్సవ వేడుక



హోమం నిర్వహిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని బట్టాపూర్ గ్రామంలో గల బంజారా తండాలో సంత్ సేవాలాల్ జగదాంబ ఆలయ 3 వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమైయ్యాయి. ఇందులో భాగంగా ఆదివారం సంఘ సభ్యులు ఆలయం వద్ద హోమం, యజ్ఞం నిర్వహించారు. సోమవారం బోగ్ బండార్‌తో పాటు అన్నదానం ఉంటుందని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పండగను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బాదావత్ శివ నాయక్, బుక్య శ్రీనివాస్, మూడవత్ దేవేంధర్, బుక్య మోహన్, బుడ్డి నాయక్, పాల్గొన్నారు.

నరసింహునికి హనుమద్వాహన సేవ



నవతెలంగాణ-భీమ్‌గల్

భీమ్‌గల్ పట్టణంలోని పురాతన గ్రామాలయంలో ఈనెల 13 నుండి ప్రారంభం అయిన శ్రీ లక్ష్మీ నృసింహుని జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను హనుమద్వాహనంపై ఉంచారు. ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం అరుగంటలకు ప్రత్యేకంగా అలంకరించిన హనుమద్వాహనంపై స్వర్ణభరణాలు అలంకరించిన శ్రీ లక్ష్మీ నృసింహుల ఉత్సవ విగ్రహాలను ఉంచి అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఆదివారం ఏకాదశి వ్రతం ఆచరించారు.

కూలర్‌కు షార్ట్‌సర్క్యూట్‌తో చిన్నారి మృతి



నవతెలంగాణ-ఆర్మూర్

ఇంట్లో ఉన్న కూలర్‌కు షార్ట్‌సర్క్యూట్ రావడంతో కూలర్‌ను ముట్టిన చిన్నారి మృతిచెందిన విషాద ఘటన ఆర్మూర్ పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గంగాస్థాన్‌కు చెందిన వినీత్ దీపిక కుమార్తె శృతిక(6) వేసవి సెలవుల కోసం అమ్మమ్మగారింటికి పెర్కిట్‌కు వచ్చింది. కూలర్‌ను ముట్టుకోగా.. దానికి షార్ట్ సర్క్యూట్ ఉండటంతో చిన్నారికి షాక్ తగిలి మృతిచెందింది. దీంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నిర్మాణంలో ఉన్న భవనంలో
రెండు మృతదేహాలు లభ్యం

నవతెలంగాణ-బాన్సువాడ

నూతనంగా నిర్మిస్తున్న భవనంలో రెండు మృతదేహాలు లభ్యమైన ఘటన బాన్సువాడ పట్టణంలోని వారపు సంత ప్రాంతంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. వారపు సంత ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో గుర్తు తెలియని మహిళ, బాలుడి మృతదేహాలు లభ్యం అయ్యాయి. మహిళ వయస్సు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండొచ్చని, బాలుడి వయస్సు 6 నుంచి 8 సంవత్సరాల వయసు ఉంటుందని పోలీసుల అంచనా వేశారు. రెండు మృతదేహాలను గుర్తించిన బాన్సువాడ పోలీసులు, అవి పూర్తిగా కుళ్లిపోయి ఉండటంతో బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. నిర్మాణంలో ఉన్న ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో ఈ విషయం వెలుగుజూసింది. ఉమ్మడి జిల్లాలో మిస్సింగ్ కేసుల ఆధారంగానే పరిశీలిస్తు, స్థానిక ప్రాంతంలో గల సీసీ పుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్న పోలీసులు తెలిపారు.

గౌతమి హాస్పిటల్ సేవలను వినియోగించుకోండి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ రోడ్డులో గల గౌతమి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా సేవలను వినియోగించుకోవాలని వైద్యులు బద్దం రమేష్ రెడ్డి, గౌతమి రెడ్డి ఆదివారం తెలిపారు .ప్రతి శుక్రవారం ఉచితంగా కన్సల్టేషన్ సౌకర్యం కలదని, గర్భిణి స్త్రీలకు సంతానలేమి, స్త్రీల సమస్యలు, బిపి, షుగర్ పేషెంట్స్ కి ప్రత్యేకంగా చూస్తామని, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు అతి తక్కువ ధరలలో చేస్తామని వైద్యులు తెలిపారు.

నాట్యంలో బాల్కొండ చిన్నారుల ప్రతిభ



బహుమతులను అందుకున్న బాల్కొండ చిన్నారులు

నవతెలంగాణ-బాల్కొండ

హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరుగుతున్న అన్నమాచార్య 616 వ జయంతోత్సవాల్లో బాల్కొండ మండల కేంద్రంలోని శివం డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం బాలికల గ్రూప్ నాట్య ప్రదర్శనలో పాల్గొన్నారు. నాట్యంలో ఉత్తమ ప్రదర్శన కనబరచడంతో వీరికి నిర్వాహకులు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను బహుకరించారు. కార్యక్రమంలో నాట్య గురువు గుజరాతి స్వాతి, చిన్నారులు అగ్రతి, సాత్విక, మేక కీర్తన, మనస్విని, సహస్ర, మహేశ్వరి, వీక్షణ, మిథున, నిత్యశ్రీ, ప్రవస్థి నైనిక పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-ముప్కాల్

1998-99 పదోతరగతి బ్యాచ్ 'ముప్కాల్ జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల'కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక పాఠశాల ఆవరణలో నిర్వహించారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'సిల్వర్ జూబ్లీ ప్రోగ్రామ్' నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'ఐకమత్యం, అభివృద్ధికి కృషి చేస్తా'

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



చేనేత పద్మ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ దాస్ శ్రీనివాస్

చేనేత పద్మ సమైక్య నిజామాబాదు జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్ నియమిస్తునట్లు రాష్ట్ర అధ్యక్షులు కొండ రామమోహన్ తెలిపారు. నియామక పత్రాన్ని కట్ట అశోక్ నేత అసోసియేట్ అధ్యక్షులు అందజేశారు. వన్నెల్ దాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి ఐక్యమత్యం, అభివృద్ధి, రాజకీయ చైతన్యం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే తనకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రదినిధి రాంపెల్లి బాలరాజు, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జెల్లి గణేష్ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో
పనులు సకాలంలో పూర్తయ్యేనా?

నవతెలంగాణ-ఆర్మూర్

మరో 23 రోజుల్లో పాఠశాలలు పున ప్రారంభం కాబోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు నిధులను విడుదల చేసిన ప్రభుత్వం పనుల కేటాయింపు బాధ్యతను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించింది.. తొలి విడతలో జిల్లాలో 792 పాఠశాలలకు గాను రూ. 31.08 కోట్లు విడుదలయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి విడతలో ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమ్మత్తులు, నీరు, విద్యుత్ సౌకర్యాల పునరుద్ధరణ చిన్న చిన్న మరమ్మత్తులకు నిధులను విడుదల చేశారు. జూన్ 10లోగా పనులను పూర్తి చేయాలని విద్యాశాఖ నిర్దేశించింది. కాగా ప్రభుత్వం మహిళ సమైక్య సభ్యులతో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసింది. రాబోయే2024.. 25 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా ఉన్నతాధికారులు స్వయంగా రంగంలోకి దిగారు. ఇందులో భాగంగానే అదనపు కలెక్టర్ అంకిత్ బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి, భీమ్గల్ మండలాల్లోని పలు పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను ఇటీవల పరిశీలించారు.



కాంట్రాక్టర్లు పనులు ముమ్మరంగా జరిగేనా...

అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల బాధ్యతలను మహిళ సమైఖ్యలకే ప్రభుత్వం అప్పగించింది. అయితే మహిళ సంఘాల ప్రతినిధులు సూచించిన వ్యక్తిలే పనులు చేపట్టాల్సి ఉంది. కొన్ని చోట్ల స్థానిక రాజకీయ నాయకుల జోక్యంతో పనులు తమకు ఇష్టం వచ్చిన కాంట్రాక్టర్లకు అప్పగించారు. పనులు ఎవరు చేసినా మహిళ సంఘాల ద్వారానే బిల్లులను చెల్లించాల్సి ఉంది. కమిటీలకు పాఠశాలల బాధ్యతలను అప్పగిస్తే బడులు బలపడతాయని ప్రభుత్వం ఆశించింది. ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడిచేలా జిల్లాలోని అనేక పాఠశాలల పనులను అధికార పార్టీకి అంటకాగుతున్న కాంట్రాక్టర్లకు అప్పగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమిటీల జోక్యం లేకుండానే పనులు కేటాయింపు జరిగి పోగా, నాయకులు సూచించిన వారికి పనులను అప్పగించడంతో నాణ్యతపై ప్రశ్న తలెత్తుతుంది. పలు రాజకీయ పార్టీల నేతల జోక్యంతో పనులను పర్యవేక్షించే ఇంజనీర్లు నోరు మెదపలేక పోతున్నారు.

ఆలూర్ మండలంలోని నాలుగు ఉన్నత పాఠశాలలు, 5 ప్రైమరీ పాఠశాలలు కాగా ఇందులో మచ్చర్ల గ్రామ ఎంపీపీఎస్‌కు రూ. 4.80 లక్షల నిధులు మంజూరు కాగా ప్రస్తుతం పనులు నడుస్తున్నాయి. జెడ్పిహెచ్ఎస్ మచ్చర్ల పాఠశాలకు రూ.6.70 లక్షలు, దేగాం ఎంపీపీ ఎస్‌కు రూ.1.50లక్షలు, జడ్పిహెచ్ఎస్‌కు రూ.7.90లక్షలు, ఆలూరు జడ్పీహెచ్ఎస్‌కు రూ.11లక్షలు, ఎంపియుపిఎస్ గగ్గుపల్లికి రూ.8.10లక్షలు, ఎంపియుపిఎస్ దీకంపల్లికి రూ. 5.50లక్షలు, ఎంపీపీఎస్ రామచంద్ర పల్లికి రూ.4.60లక్షలు, జడ్పిహెచ్ఎస్ రామచంద్ర పల్లికి రూ.3.95 లక్షలు, మొత్తం 54.05 లక్షలు కాగా 8 పాఠశాలల్లో పనులు నడుస్తున్నాయి.

ఆర్మూర్ మండలంలో

అర్బన్‌లో మొత్తం 15 పాఠశాలలు. ఇందులో ఐదు ఉన్నత పాఠశాలలు, 10 ప్రైమరీ పాఠశాలలు కాగా రూరల్‌లో 25 పాఠశాలలు కాగా ఇందులో ఏడు ఉన్నత పాఠశాలలు, 18 ప్రైమరీ పాఠశాలలు, మొత్తం 40 అమ్మ ఆదర్శ పాఠశాలలున్నాయి.

మండలంలోని ఎంపీపీఎస్ పాఠశాలలు అందాపూర్ రూ.5.20లక్షలు, మగ్గిడికి రూ.8.60లక్షలు, కోమన్‌పల్లికి రూ.7.80లక్షలు విడుదల చేశారు. ఎంపీపీఎస్ ఖానాపూర్ ఓసి పాఠశాలకు రూ. 3.60లక్షలు, ఖానాపూర్ 4.35లక్షలు, సుర్బిర్యాల్‌లోని వడ్డెర కాలనీ పాఠశాలకు రూ. 4లక్షలు, సుర్బిరియాల్ ఎంపీపీఎస్‌కు రూ.8.90లక్షలు, పిప్రి ఎంపీపీఎస్‌కు రూ.3.65లక్షలు, పిప్రి ఇంద్రనగర్‌కాలనీ పాఠశాలకు 3.20లక్షలు, రాంపూర్ పాఠశాలకు రూ.6.65లక్షలు, అంకాపూర్ బీసీ కాలనీ 4.90, అంకాపూర్ హరిజనవాడకు రూ.3.10, ఉర్దూ మీడియంకు రూ.3.30లక్షలు, చేపూర్ హరిజనవాడకు రూ.4.80లక్షలు, ఎంపీపీ ఎస్‌కు రూ.6.15లక్షల, గోవింద్ పెట్ హరిజనవాడకు రూ.2.60లక్షలు, గోవింద్‌పేట్ ఎంపీపీఎస్‌కు రూ.4లక్షలు నిధులు విడుదల అయ్యాయి. మండలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూలు కోమన్ పల్లికి రూ.10.50లక్షలు, సుర్బిరియల్‌కు రూ.9.50లక్షలు, ఫతేపూర్ కు రూ.10లక్షలు, పీప్రి రూ.12.20లక్షలు, ఇస్సపల్లి రూ.9.30లక్షలు, చేపూర్‌కు రూ.9.47, గోవింద్ పెట్‌కు రూ.5.90 లక్షల నిధులు మంజూరు కాగా మొత్తం 151.67 లక్షలు నిధులను మంజూరచేశారు., రెండు పాఠశాలల్లో పూర్తి కాగా 18 పాఠశాలల్లో పనులు నడుస్తున్నాయి.

క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నాం..



ఉన్నతాధికారుల ఆదేశానుసారం పంచాయతీరాజ్ సంబంధిత అధికారులతో ఆయా పాఠశాలల్లో వివిధ దశలలో కొనసాగుతున్న పనులను క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నాం. పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాం.

సాయిరాం, మండల అభివృద్ధి అధికారి, ఆర్మూర్.

సుందరయ్య స్ఫూర్తితో
సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలి

నవతెలంగాణ-ఆర్మూర్

సుందరయ్య 39వ వర్ధంతి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శాస్త్రి నగర్‌లో గల సిపిఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య (1913-1985) 1985 మే 19న తుదిశ్వాస విడిచారన్నారు. ఆయన జీవించిన కాలమంతా సమాజానికి మార్గదర్శకంగా నిలిచారని, నాటి కాలంలో రాజకీయాల్లో ఒక కొత్త మార్గాన్ని చూపారని, తన సొంత భూమిని పేదలకు పంచి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. పెట్టుబడిదారులకు, భూస్వాములకు, దోపిడీ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. సామాజిక వర్గ ఉద్యమాల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జల విధానం ఆనాడు చట్టసభల్లో ప్రసంగించిన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. రాజకీయ నాయకుడంటే ఎలా ఉండాలో ఒక నమూనాగా నిలిచారని తెలిపారు.



ఆర్మూర్‌లో సుందరయ్య వర్ధంతి వేడుకలు

తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు కొండ గంగాధర్, భామండ్ల రవి, టీ భూమన్న, సాయిలు అజిత్ ఖాన్ కుల్దీప్ శర్మచ, కల్లుబాయి, గంగామణి, ఖలీల్ హసీనా, పద్మ రిజ్వానా బేగం, అమీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు .

నిజామాబాద్ సిటీ: సైకిల్‌పై పార్లమెంటుకు వెళ్లిన మొదటి తరం నాయకుడు మహానీయుడు సుందరయ్య అని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సుందరయ్య 39 వ వర్ధంతి ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాందేవాడలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అన్నారు. ప్రధానమంత్రి నెహ్రూను తన వాక్చాతుర్యంతో మంత్రముగ్ధుడిని చేశారని గుర్తు చేశారు. ఈ దేశంలో ఎస్ఎఫ్ఐ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖుల్లో సుందరయ్య ఒకరని అన్నారు. ఆయన నిబద్ధతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థుల సమస్యలపై పార్లమెంట్లో చర్చించిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దీపిక, నాయకులు రాజు, గణేశ్, హరి, కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌లో సుందరయ్య వర్ధంతి వేడుకలు

భారత దేశంలో దోపిడీ, అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించాలని కలలు కన్నారని, అందుకోసం తన యావజ్జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. నేటి పాలకులు ప్రజలకు కనీసం ఉపయోగపడే కూడు, గుడ్డ, నీడ ఇవ్వటంలో ఫెయిల్ అయ్యారని అన్నారు. పేదలు ఉండటానికి 120 గజాల స్థలం ఇవ్వాలని వాటి సాధన కోసం సుందరయ్య స్ఫూర్తితో ముందుకు కొనసాగుతామని

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖిల్లా డిచ్ పల్లి గ్రామానికి చెందిన చిలకమరి సంతోష్ (42) ఆటో డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సంతోస్ ఆదివారం మధ్యాహ్నం అందజా 12:30 గంటలకు ఇంటి నుండి బయల్దేరి డిచ్‌పల్లి శివారులో గల తన పొలానికి వెళ్లాడు. అందజా మధ్యాహ్నం 01:30 గంటలకు సంతోష్ కొడుకు అఖిలేష్ పొలానికి వెళ్లి చూడగా సంతోష్ వారి పొలం వద్ద గల గడ్డి నిల్వ ఉంచే షెడ్ ముందు గడ్డిలో చలనం లేకుండా పడి ఉన్నాడు. తన కొడుకు అఖిలేష్ 108కి కాల్ చేయగా 108 అంబులెన్సు వారు వచ్చి సంతోష్‌ను పరిశీలించగా సంతోష్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. మృతుని భార్య చిలకమరి భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. మృతిపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంతోష్ మృతి అనుమానస్పదంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

స్వర్ణకార వ్యాపార సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన స్వర్ణకార వ్యాపార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుంకం నర్సయ్య, ఉపాధ్యక్షులుగా మంచిర్యాల గణిత్, ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద శ్యామ్ సుందర్, సహాయ కార్యదర్శిగా కందకుర్తి గంగాదాస్, కోశాధికారిగా తోగిటి వేణు, సహాయ కోశాధికారిగా గజ్జల శివ ను ఎన్నుకున్నారు. సలహాదారులుగా మంచిర్యాల రమేష్, మంచిర్యాల రవీందర్, చిలివేరి శ్రీనివాస్, శ్రీపాద రాంకిషన్, ఎమ్ఎల్ స్వామి, కత్రాజీ నరసింహ చారి ని ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గం ప్రమాణం చేసి, సంఘం పురోగతికి పాటుపడుతామని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులను సంఘం ఆధ్వర్యంలో పూల మాల, శాలువ తో సత్కరించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో
'జోరుగా హుషారుగా'

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఆదివారం "జోరుగా హుషారుగా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేసి రిటైర్డ్ అయిన ఐఎఎస్ అధికారి విక్రమ్ సింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జోరుగా హుషారుగా కార్యక్రమంలో భాగంగా ఆటపాటలు, మ్యాజిక్ షో, కామెడీ, డాన్స్, హాస్యం బుర్రకథ కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురుని సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గోపికృష్ణ, కార్యదర్శి తులసి కుమార్, మాజీ రోటరీ అధ్యక్షులు మంచిర్యాల సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల
ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నిజామాబాద్ జిల్లాలోని నాందేవాడలో గల రావూజీ సంఘం ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆనాటి అధ్యాపకులు రవికుమార్, గంగాధర్, నాగభూషణం, ముత్యం రెడ్డి, మల్లయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన నిర్వహించడం చాలా అభినందనీయమని అన్నారు. ఆనాటి మా విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉండడం మాకు చాలా గర్వంగా ఉందని వారు పేర్కొన్నారు. గురువులను పూలమాల, శాలువాతో సత్కరించారు. ఆనాడు జ్ఞాపకాలను నెమరు వేసుకోవడానికి ఈ వేదికను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మాక్లూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 1999-2000 సవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని 25 సంవత్సరాల తరువాత తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఒక్కరిని ఒక్కరూ ఆత్మీయంగా పలకరించుకొని, క్షేమ సమాచారాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోపు రంజిత్, శ్రీకాంత్, బలరాజ్, గంగాధర్, విష్ణు, రాజేష్, సాయిబాబు, నగేష్, రవి, గంగయ్య, అన్నపూర్ణ, స్వప్న, సుజాత, సలిమ, సంతోషి, శ్వేత పాల్గొన్నారు.

మేరుకుల విద్యార్థులు
పేర్లు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

డివిజన్ పరిధిలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో 90 శాతం పైబడి మార్కులు సాధించిన మేరు కుల విద్యార్థులకు త్వరలో ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నట్టు అధ్యక్షులు దీకొండ కిషన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి వినోద్ 9 9 4 8 9 7 4 7 82 నంబర్కు, సభ్యులు వరంగంటి బసంత్ 8500663947, ,న నంబరు 9948924935 కు సంప్రదించాలని కోరినారు.



గర్భిణీకి రక్తం అందజేత


రక్తదానం చేస్తున్న సంతోష్

నవతెలంగాణ-కామారెడ్డి

హైదరాబాద్‌లోని గాంధీ వైద్యశాలలో అనీమియాతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీ ఉచ్చడ తులసి(29) అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో బంధువులు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించారు. కామారెడ్డి జిల్లా గిద్ద గ్రామానికి చెందిన కల్వచర్ల సంతోష్ మానవతా దృక్పథంతో స్పందించి కామారెడ్డి నుంచి హైదరాబాద్ వెళ్లి ఏబి నెగిటివ్ రక్తాన్ని ఎస్-ఎల్ఎంఎస్ నాగోల్‌లో గల రక్తనిధి కేంద్రంలో అందజేసినట్టు డాక్టర్ బాలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు


ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదనమోహన్‌ను కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సేవాదల్ జిల్లా అధ్యక్షులు లింగగౌడ్, మండలాధ్యక్షులు సంగారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సంపత్‌గౌడ్, నగర మండల జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రెటరీ సురేందర్, మండల యూత్ అధ్యక్షులు అన్వేష్‌గౌడ్ ఉన్నారు.

పంటపొలాల్లో దొంగల హల్‌చల్

- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లే టార్గెట్‌గా దొంగతనాలు
- గత వారం పది రోజుల నుంచి వరుస చోరీలు
- పోలీసులకు, ట్రాన్స్‌కో అధికారులకు తలనొప్పిగా మారిన వైనం


ఆయిల్, కాపర్ వైర్ చోరీ చేసి పడేసిన ట్రాన్స్‌ఫార్మర్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

రాత్రి అయ్యిందా.. ఇక అంతే సంగతి ఏదో ఒక గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో గల ఆయిల్, కాపర్ వైర్ చోరీకి గురికావాల్సిందే. నాగిరెడ్డిపేట్ మండలంలో గత 15 రోజుల నుంచి ట్రాన్స్‌ఫార్మర్లే టార్గెట్‌గా వరుస దొంగతనాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఘటనలు ఇటు పోలీసులకు.. అటు ట్రాన్స్‌కో అధికారులకు తలనొప్పిగా మారింది.

నాగిరెడ్డిపేట్ మండలంలోని పలు గ్రామాల్లో గల పంట పొలాల్లో దొంగతనాలు చోటుచేసుకుంటున్నాయి. గత 15 రోజుల నుంచి ఏదో ఒక గ్రామంలో కచ్చితంగా పంట పొలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లలో చోరీ జరుగుతుంది. పంట పొలాల ట్రాన్స్‌ఫార్మర్లే టార్గెట్‌గా దొంగతనాలు కొనసాగుతున్నాయి. యాసంగి పంటలు పూర్తిచేసుకుని వర్షాకాలం పంటకు సిద్ధమవుతున్న రైతన్నకు దొంగలు దడ పుట్టిస్తున్నారు. రెండు మూడురోజులకోసారి ఏదో ఒక గ్రామంలో కచ్చితంగా ట్రాన్స్‌ఫార్మర్ చోరీ జరుగుతుంది. పంట పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులో ఉన్న ఆయిల్, కాపర్ వైర్‌ను చోరీ చేస్తున్నారు. గత 15 రోజుల నుంచి నాగిరెడ్డిపేట్, ధర్మరెడ్డి, ఎర్రారం, లింగంపల్లి, వేంకంపల్లి గ్రామాలలో గల పంట పొలాల ట్రాన్స్‌ఫార్మర్‌ల నుండి ఆయిల్, కాపర్ వైర్‌లను గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. నాగిరెడ్డిపేట్‌లో, ధర్మారెడ్డిలో, లింగంపల్లిలో, వెంకంపల్లిలో ఒకటి చొప్పున ట్రాన్స్‌ఫార్మర్లలో దొంగతనం జరిగింది. ఎర్రారంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లలో దొంగతనం జరిగింది. వానాకాలం పంటకు సిద్ధమవుతున్న రైతన్నకు ఈ దొంగతనాలు తలనొప్పిగా మారాయి. ఈ దొంగతనాలు జరగడానికి కారణం తెలిసిన వ్యక్తులా..? లేదా ఏదైనా ముఠా ఈ దొంగతనాలకు పాల్పడుతుందా..? అనేది అంతుచిక్కడం లేదు. ఏది ఏమైనా మండలంలో ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు ఇటు పోలీసులకు.. అటు ట్రాన్స్‌కో అధికారులకు తలనొప్పిగా మారిందని చెప్పొచ్చు.

టీంలుగా తిరిగితే పట్టుకోవచ్చు

గత 15 రోజుల నుంచి నాగిరెడ్డిపేట్ మండలంలో పంట పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలో నుండి గుర్తు తెలియని వ్యక్తులు ఆయిల్, కాపర్ వైర్లు చోరీ చేస్తున్నారు. కంజుమార్లతో పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇప్పించాం. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి విచారణ చేస్తున్నారు. గ్రామాల్లో యువత టీంలుగా ఏర్పడి గస్తీ కాస్తే దొంగలను పట్టుకోవచ్చు.

– ట్రాన్స్కో ఏఈ మనోరంజన్

కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

నాగిరెడ్డిపేట్ మండలంలో పంట పొలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లలో నుంచి ఆయిల్ కాపర్ వైరు చోరీ కావడం వాస్తవమే. దానికి సంబంధించి పిటిషన్ తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం. ఈ సమస్య నాగిరెడ్డిపేట్ మండలంతో పాటు నిజాంసాగర్, ఎల్లారెడ్డి, పిట్లం మండలాల్లో కూడా ఉన్నట్టు తెలుస్తుంది. ప్రత్యేక టీం ఏర్పాటు చేసి కచ్చితంగా దొంగలను పట్టుకొని తగిన శిక్ష పడేలా చేస్తాం. గ్రామాలలో గాని పంట పొలాల్లో గాని కొత్త వ్యక్తులు కనిపిస్తే మాకు సమాచారం ఇవ్వాలి.

– ఎస్సై రాజు

సురేష్ షెట్కార్ గెలుపు ఖాయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పిట్లం

జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ 20 వేల మెజార్టీతో గెలుపొందుతారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత రెడ్డి కృత నిశ్చయంతో గ్యారెంటీ పథకాలతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజలకు నిర్విరామంగా కృషి చేస్తున్నందున జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ సునాయసంగా 20వేల మెజార్టీతో గెలుపొందుతారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాలకు ఈనెల 14న ఎన్నికలు జరిగిన నేపథ్యంలో జుక్కల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నారాయణ ఖేడ్, అందోల్, జహీరాబాద్ నియోజకవర్గాలకు గాను 2,75,562 ఓట్లకు గాను 78 శాతం ఓట్లు పోలయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ నాయక్, రమావత్ గోవింద్ నాయక్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని వెంకటేశ్వర మందిరం నుంచి తిమ్మానగర్ ఆర్‌అండ్‌బి రోడ్డు వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్న మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శిప్పశివ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభ్యున్నతికిగాను జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.10లక్షల వ్యయంతో నిర్మాణ పనులను ప్రారంభించినట్టు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘానికి న్యాయం చేస్తాం

- అసిస్టెంట్ డైరెక్టర్ ఏడి సంతోష్


మాట్లాడుతున్న ఏడి సంతోష్

నవతెలంగాణ-పిట్లం

చేనేత సహకార సంఘం సభ్యులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని సిద్దిపేట్ హెడ్ ఆఫీస్ చేనేత, జౌళీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వీర బ్రహ్మేంద్ర గుడి సమీపంలోని చేనేత సహకార సంఘం ప్లాట్స్ భూమి ప్రాథమిక విచారణ నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత సహకార సంఘంకు సంబంధించిన 52 గుంటల ప్లాట్ల భూమిలో క్రయవిక్రయాలు జరిగినట్లు సంఘ సభ్యులలో ఒకరైన గూడ నర్సింలు ఇటీవల తమకు ఫిర్యాదు చేయడంతో ప్రాథమిక విచారణ నిమిత్తం సందర్శించి ప్లాట్ల భూమిని పరిశీలించినట్టు ఆయన పేర్కొన్నారు. త్వరలో ప్లాట్ల భూమిలోని అవకతవకలపై పూర్తి విచారణ చేపట్టి సంఘ సభ్యులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాలు సిద్దిపేట్, చేనేత, జౌళీ శాఖ పరిధిలోకి వస్తాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల చేనేత సహకార సంఘం అధ్యక్షులు సన్నపుల మధు, సన్నపుల శ్రీను, సన్నపుల దత్తాత్రి, గుర్రపు బాలరాజ్, గుర్రపు విట్టల్, గుర్రపు పండరి, గూడ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పరేషాన్

- రోడ్డు విస్తరణలో పోతులకుంట చెరువు కట్ట తొలగింపు
- వర్షాకాలం సమీపిస్తుండటంతో ఆయకట్టు రైతుల ఆందోళన


బైపాస్ రోడ్డు విస్తరణలో భాగంగా పోతులకుంట చెరువు తూము వరకు తవ్వేసిన అధికారులు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం సాలూరు క్యాంప్ సమీపంలోని పోతుల కుంట చెరువు బైపాస్ రోడ్డు నిర్మాణం వలన ప్రస్తుతం జాతీయ రహదారి శాఖ అధికారులు కోతులగుంట చెరువు కట్ట తవ్వేయడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా చెరువుకు సంబంధించిన ప్రధాన తూము వరకు పనులు చేపట్టడం తూము వరకు కట్ట తొలగించారు. దాంతో ప్రస్తుతం వర్షాకాలం సమీపించడంతో రైతులలో ఆందోళన మొదలైంది. వర్షాలు భారీగా కురిసి చెరువుల నీరు నిల్వ ఉండడం కష్టంగా మారుతుందని దాంతో తమ పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్టను తొలగిస్తూ రోడ్డు విస్తరణ పనులు చేపట్టినా.. ఇంకా పనులు పూర్తి కాలేదు. దాంతో చెరువు కట్ట ఎప్పుడు పునర్నిర్మాణం చేపడతారోనని రైతుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులు తమ భూములను దుక్కిదున్ని నారుమడులకు సర్వం సిద్ధం చేస్తున్నారు. కానీ చెరువులో నీరు లేకుంటే తమ పరిస్థితి ఏమవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పోతలగుంట చెరువు తవ్వేసిన గాని దాన్ని పున్ణనిర్మాణం ఎప్పుడు చేస్తారోనని ఎదురుచూస్తున్నారు.

బైపాస్ రహదారి నిర్మాణంతో..

సాలూర మండల సరిహద్దులోని 63వ నంబర్ జాతీయ రహదారికి అనుసంధానంగా బోధన్ పట్టణ శివారు నుంచి సాలూర అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వరకు 8.3 కిలోమీటర్ల పొడవునా నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా నాగన్‌పల్లి, సాలూర క్యాంప్, సాలూర గ్రామాల శివార్లలో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సాలూర క్యాంప్ శివారులోని పోతులకుంట చెరువు కట్టను అనుకుని చేపట్టిన బైపాస్ రోడ్డు విస్తరణ పనులు చేపడుతుండడంతో చెరువు కట్టను తొలగించారు. చెరువు ప్రధాన తూము అంచు వరకు కట్టను తవ్వేశారు. తూము వద్ద పడమర నుంచి తూర్పు దిశలో సుమారు 50 నుంచి 70 అడుగుల మేర పొడవునా చెరువు కట్టను నెలన్నర క్రితమే తొలగించారు. చెరువు, నిర్వహణ పర్యవేక్షణ నీటిపారుదల శాఖ పరిధిలో ఉంది. ఈ ఏడాది వర్షాలు సకాలంలోనే ప్రారంభమవుతాయని వాతావరణశాఖ వెల్లడించింది. చెరువు కట్ట పున్ణనిర్మాణంలో జాప్యం జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విస్తారంగా వర్షాలు కురిస్తే చెరువులో చుక్కా నీరు నిల్వ ఉండే పరిస్థితి ఉండదు.

గొలుసుకట్టు చెరువు పోతులకుంట..

పోతులకుంట చెరువు గొలుసుకట్టు విధానంలో రైతులకు సాగునీరు అందుతుంది. ఈ చెరువు కింద 50-60 ఎకరాల్లో సాలూర గ్రామ రైతుల సాగు భూములున్నాయి. కామక్కచెరువు, పత్తేపూర్ చెరువులకు పోతులకుంట అనుసంధానంగా ఉంటుంది. చెరువులో వర్షం నీటిశాతం పెరిగితే దిగువన ఉన్న కామక్క చెరువులోకి వదులుతారు. ఈ చెరువు నుంచి ఫత్తేపూర్ చెరువుకు మళ్లిస్తారు. ఈ మూడు చెరువుల కింద వందలాది ఎకరాల సాగుభూములున్నాయి. వర్షాకాలంలో ఈ భూముల్లో వరి సాగు చేస్తారు. చెరువు కట్ట పునర్నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదిక చేపట్టకపోతే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. నీటిపారుదల శాఖ అధికారులు చొరవ తీసుకొని నేషనల్ హైవే అథారిటీ అధికారులపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

సెల్‌ఫోన్‌లు అందజేత


ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్సై

నవతెలంగాణ-బిచ్కుంద

గతంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లు బాధితులు ఫిర్యాదు ఇవ్వగా బిచ్కుంద ఎస్సై మోహన్‌రెడ్డి మూడు సెల్‌ఫోన్లు రికవరీచేసి ఆదివారం బాధితులకు అందజేశారు. ఎస్సై మోహన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హస్గూల్ గ్రామానికి చెందిన షిండే ఆకాష్, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన అమృతవార్ బాలాజీ, బిచ్కుంద గ్రామానికి చెందిన భాయికాడి సురేష్ పోగొట్టుకున్న ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్‌లో ఐఎంఈఐ నంబర్ ఆధారంగా బాధితుల మొబైల్ ఫోన్లను రికవరీచేసి అందజేసినట్టు ఆయన తలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు ఐఎంఈఐ నంబర్ ఆధార్‌కార్డు జిరాక్స్ పోలీస్‌స్టేషన్లో అందజేస్తే రికవరీచేసి అందజేయనున్నట్టు తెలిపారు. పోలీస్టేషన్‌కు రాలేని పరిస్థితిలో సిఈఐఆర్ పోర్టల్‌లో మీ సేవలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.

విషతుల్యమవుతున్న పాలు

- గేదెలు లేకుండానే పాల ఉత్పత్తులు
- అధిక ఉత్పత్తి కోసం డెయిరీల అడ్డదారులు



నవతెలంగాణ-నసురుల్లాబాద్

అనేక రకాల పోషకాలు లభిస్తాయనే నమ్మకంతో అందరూ పాలు తాగుతారు. ముఖ్యంగా పిల్లలు, అనారోగ్యం బారిన పడినవారు, బలహీనంగా ఉన్నవారు పాలు తాగితే ఆరోగ్యం బాగుంటుందని వైద్యులు సూచిస్తుంటారు. కానీ పాలు సైతం విషతుల్యమవుతున్నాయనేది చేదునిజం. అధిక పాల ఉత్పత్తి కోసం పాడి పశువుల డెయిరీలను నిర్వహించే వారు అడ్డదారులు తొక్కుతున్నారు. అత్యాశతో అధిక పాల ఉత్పత్తి కోసమంటూ పశువులకు ఇంజక్షన్‌లు చేయిస్తున్నారు.

బాన్సువాడ నియోజకవర్గం పాడి పరిశ్రమకు పెట్టింది పేరు. 10 సంవత్సరాల క్రితం గ్రామాల్లో 70శాతం ఇండల్లో రెండు నుంచి పది గేదెలు ఉండేవి. ప్రస్తుతం పల్లెలో ఆవులు, గేదెలు లేకుండా పోవడంతో ప్రస్తుతం ఆవుపేడ, గేదెపేడ కూడా దొరికే పరిస్థితి లేకుండా పోయింది. పల్లెల్లో గేదెలతో కళకళలాడిన గ్రామాలు నేడు ఆవులు, గేదెలు లేకుండా కలుషితమైన పాలు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ గ్రామీణ ప్రాంతాలకు అవి చేరకపోవడం, ఇతర పరిశ్రమపై చూపిన శ్రద్ధ పాడి పరిశ్రమపై రాష్ట్ర ప్రభుత్వం చూపకపోవడంతో గ్రామాల్లో పాడి పరిశ్రమ కనుమరుగైంది. గేదెలతో కళకళలాడిన పల్లెలో పాల ప్యాకెట్లు వచ్చి చేరాయి. నాడు ఇంటికి వచ్చిన వారికి ఉచితంగా పాలిచ్చిన రైతు నేడు పాలు కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాన్సువాడ పట్టణంలో 28 పాల విక్రయ కేంద్రాల నుంచి నిత్యం వెయ్యి లీటర్ల పాలు విక్రయాల సాగగా వెయ్యినుంచి 1500 లీటర్ల పాల ప్యాకెట్లు విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. 2019లో ఉమ్మడి బీర్కూర్ మండలం పరిధిలో సుమారుగా 6వేలకు పైగా గేదెలు ఉండేవి. నేడు బీర్కూర్ ఉమ్మడి మండలంలో సుమారు 2వేలు లోపు పాడి గేదెలు ఉన్నట్లు పశు వైద్యాధికారులు చెబుతున్నారు. ఇందులో పాలు ఇచ్చే గేదెలు సుమారుగా 200 నుంచి 300 వరకు ఆవులు, గేదెలు ఉన్నట్లు పశువైద్యాధికారులు తెలిపారు. అధికారుల అంచనా ప్రకారం సుమారు 300 లీటర్లు పాలిచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. ప్రస్తుతం బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల్లో సుమారుగా 1500 నుంచి 2 వేలకు పైగా పాల విక్రయాలు జరుగుతున్నాయి.

నసురుల్లాబాద్ మండలంలోని దుర్కి, మిర్జాపూర్, నెమ్లి, అంకోల్ క్యాంప్, అంకోల్, నసురుల్లాబాద్, మైలారం, బొమ్మన్ దేవ్‌పల్లి, బీర్కూర్ మండలంలోని రైతునగర్, బీర్కూర్, కిష్టాపూర్, బరంగెడ్డి గ్రామాల్లో పాల విక్రయాల కేంద్రాలుండగా ఈ పాల విక్రయ కేంద్రాల నుండి నిత్యం వందల లీటర్లలో పాల విక్రయాలు జోరుగా జరుగుతాయి.

గేదెలకు విషాహారం ఇస్తున్నారు..

గోధుమ పిప్పి(స్పెంట్‌మాల్ట్)ను పాడి పశువులకు దాణాగా ఉపయోగించి అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చని కొందరు వ్యాపారులు రైతుల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మాయలో పడిన కొందరు రైతులు తమ జీవనాధారమైన పశువులకు విషపు దాణా పెడుతున్నారు. 15 నుంచి 16 సంవత్సరాలు జీవించాల్సిన పాడి పశువులు కేవలం 7 నుంచి 8 ఏళ్లకే మరణిస్తాయని, వ్యర్థద్రావకం నిల్వల్లో ప్రాణాంతక సూక్ష్మజీవులు చేరుతాయని, కంటికి కనిపించని ఫంగస్ తయారై పశువు కడుపులోకి చేరి జీర్ణ వ్యవస్థపై తీవ్ర దుష్ప్రభావం చూపిస్తుందని పశు వైద్యాధికారులు చెబుతున్నారు.

లాభార్జన కోసం అడ్డదారులు..

గ్రామాల్లో గాలికుంటు వ్యాధి బారిన పడితేనే రైతులు పది రోజుల పాటు పశువులకు పాలుపిండి రైతులు పారబోస్తారు. అట్లాంటిది అధిక పాలకోసం హార్మోన్ ఇంజక్షన్‌లు ఇస్తూ విషతుల్యమవుతున్న పాల ఉత్పత్తికి తెరలేపుతున్నారు డెయిరీ నిర్వాహకులు. పాలల్లో వెన్నశాతంలో తేడాలు చూపేందుకు ఉప్పు, యూరియా లాంటివి మిళితం చేస్తున్నారు. ప్రజారోగ్యానికి ముప్పు అని తెలిసినా తమ స్వార్థానికి, లాభార్జన కోసం అడ్డదారుల్లో వెళుతున్నారు. రెట్టింపు పాల కోసం గేదెలకు, పాడి ఆవులకు అక్సిటోసిన్ ఇంజక్షన్‌లు ఇప్పించటంతో పాటు, ఈ మధ్య కాలంలో వ్యర్థ ద్రావకాలను ట్యాంకర్ల ద్వారా తెప్పించుకుని మరీ పాడి పశువులకు తాగిస్తున్నారు. వ్యర్థాన్ని తాగించి మూగజీవుల జీవిత కాలాన్ని హరించి వేస్తున్నారు. వాటి పునరోత్పత్తి సామర్థ్యం కోల్పోయేలా చేస్తున్నారు. ఇంజక్షన్‌లతో పాటు, వ్యర్థాలు సేవించిన పశువుల పాలు తాగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వైద్య వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఉత్పత్తి కూడా అంతే త్వరగా తగ్గిపోతుందని చెబుతున్నారు. అసాధారణంగా అధిక పాలను ఇవ్వటం వల్ల తన శరీరంలోని శక్తిని గేదె గానీ, ఆవు గానీ త్వరగా కోల్పోయి పునరుత్పత్తి సామర్థ్యం కూడా తగ్గిపోతుందంటున్నారు.

24న మండల సాధారణ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఈనెల 24న కమ్మర్ పల్లి మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సాధారణ సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశానికి అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల స్థాయి అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి నివేదికలను మండల పరిషత్ కార్యాలయంలో 30 జిరాక్స్ కాపీలతో 21వ తేదీ నాటికి అందజేయాలని సూచించారు.

నారాయణ కాలేజీలో ఉత్తమ ర్యాంకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


విద్యార్థికి సన్మానం

నారాయణ నిజామాబాద్ బ్రాంచ్‌లో ఉత్తమ ఈఏపి సెట్ ర్యాంకులు సాధించారని నారాయణ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజినీరింగ్ ర్యాంకుల్లో మర్రి హరీష్ కు 1579 ర్యాంక్, ఏ సాయి కిరణ్‌కు 3135, కె రాజశేఖర్‌కు 5235, కె మహేంద్ర నిధికి 6210 ర్యాంక్, మాలే లికిత్‌కు 7241, ఎస్. హర్షినికి 9712 అత్యుత్తమ ర్యాంకులు సాధించారని అన్నారు. ఇందుకు కృషిచేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యను బోధించిన ఆధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. హర్ష, సాయికిరణ్ విద్యార్థులను కళాశాల తరపున శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

9న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నిజామాబాద్ జిల్లా పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో జూన్ 9న జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి తిలక్ గార్డెన్ న్యూ అంబేద్కర్ భవన్ లో పద్మశాలి వధూవరుల పరిణయ-పరిచయ వేదిక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పద్మశాలి వధూవరుల పరిణయ పరిచయ వేదిక చైర్మన్ గుజ్జ రాజేశ్వరి తెలిపారు. పెళ్లి సంబంధాలు అవసరం ఉన్నవారు బయోడేటా, ఫోటో, పూర్తి చిరునామాతో సంప్రదించాలని ఆమె కోరారు. పరిణయ పరిచయ వేదికలో పాల్గొనదలచిన వారు నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హనుమాన్లు, ఫోన్ నెంబర్ 9396483999, నగర పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జేటి వెంకట నరసయ్య, ఫోన్ నెంబర్ 9985566374, పద్మశాలి వధూవరుల పరిణయ పరిచయ వేదిక చైర్మన్ గుజ్జ రాజేశ్వరి, ఫోన్ నెంబర్ 9346645161, బింగి మోహన్ 9866603879, పద్మశాలి ఆత్మీయ సేవా సమితి అధ్యక్షులు రాపల్లి గురు చరణం, ఫోన్ నెంబర్ 9866557115, జిల్లా మహిళా పద్మశాలి సంఘం అధ్యక్షులు గుడ్ల చంద్రభాగ, ఫోన్ నెంబర్ 9848229322, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మెరుగు నాగరాజ్, ఫోన్ నెంబర్ 95732 32778 సంప్రదించాలని కోరారు. ఉదయం 9:30 గంటలకు పరిణయ పరిచయ వేదిక కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

డబుల్ ఇండ్లకోసం ఎదురుచూపులు

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా వచ్చేనా?

నవతెలంగాణ-ఆర్మూర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం కింద ఇండ్లను అందజేయడానికి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించింది. ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్న నిర్మాణాలు పూర్తి కాలేదు. దీంతో అర్హులైన పేదలు ఇళ్ల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. పేదలకు సొంతింటి కల అందని ద్రాక్షగా మారుతుంది. అద్దె ఇండ్లలో నరక యాతన అనుభవిస్తున్నారు.

ఈ ప్రభుత్వంలోనైనా...

గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలను అందజేస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలోనే పార్టీ మేనిఫెస్టో ప్రకారం ఇందిరమ్మ ఇల్లు పథకంలో పేదలకు ఇళ్లను అందజేస్తామని ప్రకటించడంతో ప్రజలు ఎదురు చూస్తున్నారు. స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం ఐదు లక్షలు అందజేస్తామని ప్రకటించగా ఇందులో భాగంగా గత కొన్ని నెలల క్రితం ప్రజా పాలన లో దరఖాస్తులు సైతం స్వీకరించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాలు పూర్తి కాక, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజాపాలనలో ఇందిరమ్మ పథకంలో అర్హులను గుర్తించడంలో జాప్యం నెలకొంటుంది. నిరుపేదలకు తమ సొంతింటి కల ఎప్పుడు నెరవేరు తుందని ఆశతో ఎదురు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అయినా ప్రభుత్వం స్పందించి వెంటనే పేదలకు ఇండ్లను అందించాలని నిరుపేద ప్రజలు కోరుతున్నారు..

మున్సిపల్ పరిధిలో...

పట్టణంతో పాటు మున్సిపల్ లో విలీనమైన పెర్కిట్, మామిడిపల్లి లతో పాటు మండలంలోని అంకాపూర్ గ్రామంలో ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించారు. పట్టణంలో 160 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా,, అందులో 136 ఇల్లు పూర్తి కావస్తున్నవి. మిగతా 24 అసంతృప్తిగా ఉన్నాయి. మామిడిపల్లిలో 100 ఇళ్ల పనులు ఇంకా కొనసాగుతున్నవి. మండలంలోని అంకాపూర్ గ్రామంలో 165 ఇల్లు నిర్మించాలని సంకల్పించగా 112 ఇళ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.. దీంతో పాటు పెర్కిట్‌లో చేపట్టిన 100 ఇండ్ల నిర్మాణం దాదాపు పూర్తికావస్తుంది. కొన్ని చోట స్లాబులు నిర్మించి వదిలేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం నత్తనడకన సాగుతుండ డంతో పేదల్లో నిరాశ నెలకొంది.


అంకాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ ఇండ్లు

అద్దె ఇండ్లలో తీవ్ర ఇబ్బందులు..

30 సంవత్సరాల నుండి కుటుంబ సభ్యులతో అద్దె ఇంట్లో నివసిస్తున్నాం. పార్లమెంట్ ఫలితాల తర్వాత అయినా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి..

బొమ్మెన ప్రణీత్, మామిడిపల్లి.

ఆర్టీసీలో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం


ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేసిన ఉత్తమ డ్రైవర్, కండక్టర్, మెకానిక్ లకు రెండు త్రైమాసికాల్లో (అక్టోబర్, నవంబర్, డిసెంబర్) (జనవరి, ఫిబ్రవరి, మార్చ్)లలో 86 మంది ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించడం జరిగిందని వారికి గుర్తించి శనివారం రీజనల్ పరిధిలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జానీరెడ్డి సమక్షంలో శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లకు కేయంపిఎస్ చక్కగా తీసుకువచ్చిన వారికి, అదేవిధంగా కండక్టర్లు మంచి ఆదాయం తీసుకొచ్చిన వారికి, మెకానిక్‌లు ఉత్తమ సేవలు అందించిన వారికి సన్మానించినట్టు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తిస్తుందని, వారికి మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో యెన్. సరస్వతి, వి. శంకర్, డిపో మేనేజర్ లు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో అడ్మిషన్లు

- దరఖాస్తులను జూన్ 7వరకు అందించాలి
- జూన్ 11న లాటరీ పద్ధతిన ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

2024-25 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో 1వ తరగతి (నాన్-రెసిడెన్షియల్)లో 102 , 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 101 సీట్లు కేటాయించినందున ప్రవేశాల కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలు ఐడిఓసిలోని షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఈనెల 19 నుండి జూన్ 07 వరకు కార్యాలయ పని వేళలలో తీసుకోవాలని పేర్కొన్నారు. 1వ తరగతి లో దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2018 జూన్ 01 నుండి 2019 మే 31 మధ్య జన్మించిన వారై ఉండాలని, వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా50వేలు, పట్టణ ప్రాంతాల్లో 2లక్షల రూపాయలకు మించరాదని తెలిపారు. 5వ తరగతిలో దరఖాస్తు చేసుకునే విద్యార్థులు, 4వ తరగతి బోనఫైడ్, ప్రోగ్రెస్ కార్డు జిరాక్స్‌ను తప్పనిసరిగా దరఖాస్తుకు జతపరచవలెను అని, కుల ధృవీకరణ పత్రం ఆదాయ ధృవీకరణ పత్రం (01-04-2024 తదుపరి నుండి తహశీల్దారు ద్వారా జారీ చేసినది), నేటివిటీ ధృవీకరణ పత్రము (తహశీల్దారు ద్వారా జారీ చేసినది), పుట్టిన తేది ధృవీకరణ పత్రము (తహశీల్దారు, మున్సిపాలిటీ, మున్సిపాల్ బోర్డ్ ద్వారా జారీ చేసినది), ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించాలని పేర్కొన్నారు. ఏ ఒక్క ధ్రువపత్రాన్ని జతపర్చకపోయినా ఆదరఖాస్తులు తిరస్కరిస్తారని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూన్ 07 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని, నిర్ణీత కాల వ్యవధి తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించబడవు అని సూచించారు. జూన్ 11 న జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేయబడును అని వివరించారు.


అగ్నిపథ్ స్కీంలో

మ్యుజీషియన్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారతీయ వాయు సేన (ఐఏఎఫ్) రిక్రూట్మెంట్ ర్యాలి "అగ్నిపథ్ స్కీం" ద్వారా భారతీయ వాయు సేన నందు "అగ్నివీర్ వాయు (మ్యుజిషియన్)" ఉద్యోగం కొరకు ఆన్ లైన్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా తెలంగాణా ఆంధ్రప్రదేశ్ రిక్రూటింగ్ ఆఫీసర్ 12 ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్, ఐఏఎఫ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ వింగ్ కమాండర్ గురుప్రీత్ అత్వాల్, కమాండింగ్ ఆఫీసర్ ఆదేశానుసారం జిల్లా యువజన క్రీడాల అధికారి ముత్తన్న ఒక ప్రకటన లో తెలిపారు. ఆన్ లైన్ వెబ్ పోర్టల్ %ష్ట్రజూం://ఘస్త్రఅఱ-జూఫ్ష్ట్రఋఙబ.ఎఋఎ.ఱఅ% నందు ఈనెల 22 ఉదయం 11 గంటల నుండి జూన్ 05 రాత్రి 11 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. 02-01-2004 నుండి 02-07-2007 మధ్యలో జన్మించి ఉండాలని, పెళ్లి కాని పురుషులు లేదా మహిళలు ఇట్టి ఉద్యోగానికి అర్హులు అని తెలిపారు. 10వ తరగతి లేదా దానికి సమానమైన తరగతినందు పాసై ఉండాలని, అభ్యర్థికి తప్పని సరిగా సంగీతంలో ప్రావీణ్యం ఉండాలి, వాయిద్యాల విషయంలో ట్యూనింగ్ చేయగలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు %ష్ట్రజూం://ఘస్త్రఅఱజూఫ్ష్ట్రఋఙబ.ఎఋఎ.ఱఅ% వెబ్ పోర్టల్‌లో చూడాలకి తెలిపారు.

సైనికునికి, రైతులకు ఘనంగా సన్మానం


సైనికుడు, రైతులను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నగరంలోని అర్సపల్లిలో గల కచేరి యందు టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైనికునికి, రైతులకు టిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ తాటి వీరేశం ఆధ్వర్యంలో సన్మానించారు. భారతదేశ రక్షణ రంగంలో, 23 సంవత్సరాలు, వీరోచితంగా సేవలందించిన. కోర్వ రమేష్‌ను సన్మానించగా, అదేవిధంగా గ్రామంలో గల వ్యవసాయ పంటలను ఉత్పత్తి చేస్తున్న రైతులు సిరిప పెద్ద హనుమన్లు, గొల్లపల్లి రాజన్నను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కూర నర్సయ్య సహకారంతో నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని సిర్ప లింగం రూపకల్పన గావించి, అందరిని సమావేశపరిచి, తమ పాటలతో దేశభక్తి గీతాలు ఆలపించారు. సన్మాన కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, గౌరవ అతిథిగా టిఎంఆర్ ప్రతినిధి రేఖ గిరిధర్, సిర్ప నాగయ్య, డాక్టర్ కట్ట రాజన్న ,ఎం. హనుమాన్లు, బి .లింగం, నాయక్ వాడి జగన్, నాయక్ వాడి రమేష్, కే గోపాల్, గ్రామ పెద్దలు, యువత, పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు తదితరులు వారి వారి అమూల్యమైన సందేశాలను అందించారు.

పాఫెసర్ జయశంకర్ సార్

విశ్వస్ఫూర్తి ప్రతిభా పురస్కారాలు ప్రదానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ డివిజన్లోని 11 మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రొఫెసర్ జయశంకర్ ఆచార్య విశ్వస్ఫూర్తి ప్రతిభా పురస్కారాలు ప్రధాన కార్యక్రమం నిర్వహించినట్లు డివిజన్ అధ్యక్షులు బెజ్జంకి గణేష్ ఆచార్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిజామాబాద్ నార్త్ మండల తహసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ.. నేడు పురస్కారాలు అందుకుంటున్న విద్యార్థులందరూ చక్కని ప్రతిభ చాటి భవిష్యత్తులో మంచి పదవుల్లో ఉండాలంటే కష్టపడి చదవడం ఏకైక మార్గమని ఈ సందర్భంగా తెలిపారు. వెవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుకాల లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు అంబిషన్ ఆటిట్యూడ్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పాజిటివ్ థింకింగ్ అనే నాలుగు అంశాలపైన దృష్టి పెట్టి ఫలితాలను ఆశించకుండా కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉంటూ సమాజ సేవలో పాలుపంచుకునే అవకాశం దక్కుతుందన్నారు. వేవా జిల్లా అధ్యక్షులు రాఘవాపురం గోపాలకృష్ణాచార్య మాట్లాడుతూ.. ప్రపంచంలో చదువుకు సాటి మరేది రాదని, జ్ఞానం సంపాదించుకొంటే మంచి వ్యక్తిత్వంతో సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకుంటూ ముందుకెళ్లవచ్చని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పురోహిత శిఖామణి డాక్టర్ స్వాములపల్లి చిరంజీవాచార్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వై.శ్రీనివాస్, సుధాకర్, సదానంద్, ప్రభు, శంకర్ వెవా జిల్లా కోశాధికారి కే శ్రీధర్, డివిజన్ గౌరవ అధ్యక్షులు నూనె రామచందర్ డివిజన్ కోశాధికారి కాళిదాస్, శాంతి షీలా, రమేష్, లక్ష్మీనారాయణ గంగయ్య, విజయ్కుమార్, మప్రవీణ్ గంగాప్రసాద్, రమణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞాతదళ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకుల అక్రమ అరెస్టు లను ఖండించండి అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి బి. భాస్కర్ అన్నారు. అనారోగ్యం వల్ల ఆసుపత్రికి వెళ్లేందుకు ప్రయాణంలో ఉన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు కామ్రేడ్ రాజన్న, జీవన్, దేవ్ రెడ్డితోపాటు మరొకరిని గత రాత్రి పోలీసులు వరంగల్ జిల్లా సరిహద్దులో అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అరెస్టు అయిన వారికి ఎలాంటి ప్రాణ హాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మా పార్టీ పై ఈ మధ్య కాలంలో ఖమ్మం -వరంగల్ ఏజెన్సీ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు తీవ్ర నిర్బంధం కొనసాగిస్తున్నాయని అన్నారు. కూంబింగ్ పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పార్టీని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో ఈ చర్యలకు పోలీసులు పాల్పడుతున్నారు. రెండు నెలల క్రితం మా పార్టీపై పూసపల్లి కుట్ర కేసు మోపారని, ఇందులో భాగంగానే గత రాత్రి అనారోగ్యంతో ప్రయాణంలో నిరాయుధులుగా ఉన్న అజ్ఞాత నాయకులు రాజన్న, జీవన్, దేవిరెడ్డితోపాటు మరొకరిని అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని అన్నారు. వీరికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా ఏమైనా కేసులు ఉంటే కోర్టులో హాజరు పరచాలని ప్రభుత్వాన్ని, పోలీసులను డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కొనసాగుతున్న కూంబింగ్‌ను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

ఐటిఐలో అడ్మిషన్‌కు నోటిఫికేషన్

జూన్ 10వరకు వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రభుత్వ ఉపాధి కల్పన, శిక్షణ శాఖ వారి పారిశ్రామిక శిక్షణా కేంద్రాలలో (ఐటిఐ) ఉచితంగా అడ్మిషన్ పొంది వివిధ పారిశ్రామిక కోర్సులలో శిక్షణ పొందడానికి 2024 సంవత్సరానికి అడ్మిషన్లు ఈనెల 16 నుండి ప్రారంభమైనవని జిల్లా కన్వీనర్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) (బాలుర), నిజామాబాద్ ప్రిన్సిపాల్ ఎం.కోటిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఐదు(5) ప్రభుత్వ ఐటిఐల్లో 1028 సీట్లు, మూడు (3) ప్రైవేటు ఐటిఐల్లో 488 సీట్లు ఉన్నాయని తెలిపారు. 14 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులు అర్హులని, వయస్సు పరిమితులు లేవని, ధరఖాస్తు చేసుకోవడానికి జూన్ 10 వరకు వెబ్ సైట్ https://iti.telangana.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఐటిఐ కోర్సు ప్రతిపాధికన వెబ్ ఆప్షన్స్ పెట్టి, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు. మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, వెబ్ ఆప్షన్స్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని పేర్కొన్నారు. సీటు పొందడానికి మరిన్ని ఐటిఐలు కోర్సులను వెబ్ ఆప్షన్స్ పెట్టాలని తెలిపారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ ఎస్ఎస్సి మెమో ప్రకారం పేరు, పుట్టిన తేదీ ఆధార్ కార్డులో ఉండేలా చూసుకుని ధరఖాస్తును సమర్పించాలని పేర్కొన్నారు. ధరఖాస్తు చేసే సమయంలో ఉపయోగించిన మొబైల్ (సెల్) నెంబర్, ఇ- మెయిల్‌లను ఐటిఐ కోర్సు పూర్తి అయ్యేవరకు మార్చరాదని, ఒకవేళ మర్చితే సీటు రద్దు చేయబడుతుందని వివరించారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9948195654, 9490057403 లకు సంప్రదించాలని తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-ధర్పల్లి



మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయం పాఠశాలలో 2006-2007 లో 10వ. తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈసందర్భంగా గత 17 సంవత్సరాల నాటి విద్యార్థిని విద్యార్థులు, ఆనాడు వీరికి విద్యాబుద్దులు నేర్పించిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. నాటి విద్యార్థులు నేడు సమాజంలో మంచి పేరు ప్రాఖ్యతలు సంపాదించడం తోపాటు, వారి వారి జీవితాల్లో స్థిరపడటం సంతిషంగా ఉందని, వారి జీవితాల్లో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆనాటి పాఠశాల ప్రిన్సిపాల్ మంచికంటి రాములు ఆకాంక్షించారు. 17ఏండ్ల తర్వాత తమ మిత్రులను కలుసుకోవడంతో తమ తమ యోగ క్షేమలు ఒకరినొకరు అడిగి తెలుసుకొని ఆప్యాయంగా ఒరేయ్ మామ ఎలాఉన్నావు.. గుర్తుపట్టినవా.. అంటూ పలకరించుకుంటూ సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో ప్రగతి విద్యాలయం చైర్మన్ మంచికంటి రాములు, ఉపాధ్యాయులు చక్రవర్తి, సబ్బాని గంగాధర్, మాన్సింగ్, ప్రసన్న కుమార్, నారాయణ, రామకృష్ణ శ్రీకాంత్, నవీన్, శంకర్,శోభ, సుజాత, భాగ్యలక్ష్మి, గీత, అవుసుల రాము పాల్గొన్నారు.

టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో ప్రథమ స్థానంలో జక్రాన్‌పల్లి యువకుడు

నవతెలంగాణ-జక్రాన్ పల్లి



ఇటీవల శ్రీలంకలో జరిగిన టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో జక్రాన్ పల్లి యువకుడు అఖిల్ ప్రధానస్థానంలో నిలిచాడు. ఈనెల 17 నుంచి శ్రీలంకలో టెన్నిస్ బాల్ క్రికెట్ ట్రోఫీ నిర్వహించిన పోటీల్లో మండల కేంద్రానికి చెందిన అఖిల్ పాల్గొని మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, జక్రం పెల్లి గ్రామ ప్రజలు మండల ప్రజలు అఖిల్‌ను అభినందించారు

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన చిత్తారి రాణి (36)అనే వివాహిత ఈ నెల 17వ తేదీన రాత్రి 11 గంటలకు అదృశ్యమైనట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. భర్త చిత్తారి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత 15 సంవత్సరాల క్రితం పెగడపల్లి గ్రామానికి చెందిన చిత్తడి రాములతో వివాహం కాగా ఆమెకు ముగ్గురు సంతానమని ఆయన తెలిపారు

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పొతంగల్

మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం వ్యక్తి షేక్ అనీస్ రాత్రి గుండెపోటుతో హాస్పిటల్‌కు తీసుకెళ్లే క్రమంలో మరణిం చాడు. ఆయన కుటుంబానికి ఎంపి హకీమ్ ఆదివారం రూ.5వేలు ఆర్థిక సాయం చేసి సానుభూతి తెలిపారు. ఈ నిరుపేద కుటుంబం బతుకుదెరువు కోసం కోరుట్లలో పనిచేస్తున్నారని, ఓటు వేసి కోరుట్ల వెళ్లిన తర్వాత గుండెల్లో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లే మార్గమధ్యలో అనీస్ మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు.


ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-దోమకొండ

బీబీపేట్ మండలంలోని తూజల్‌పూర్ గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ఏఈవో లత ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు అన్ని వసతులు ఉన్నాయని, ధాన్యాన్ని కళ్లాల వద్ద ఆరబెట్టి సిద్ధంగా ఉంచాలని, మ్యాచర్ వచ్చిన తర్వాత ధాన్యం తూకం వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులున్నారు.


తేమశాతాన్ని పరిశీలిస్తున్న ఏఈవో లత

సాగునీరు అందేదెలా..?

కాలువలోనే చెత్త చెదారం

- మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం
- పట్టించుకోని నీటిపారుదల శాఖ అధికారులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్, నీలా క్యాంప్ రైతులకు సాగునీటిని అందించాల్సిన ప్రధాన కాలువ చెత్తాచెదారంతో దుర్గంధంగా మారిందని రైతులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు నీటి పారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రధాన చౌరస్తాలో ఉన్న చెత్తాచెదారం మొత్తం ఈ కాలువలోనే వేయడంతో దుర్గంధంగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు.

అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా రెంజల్ మండలంలోని సాటాపూర్, నీలా క్యాంపు రైతులకు ఈ కాలువ ద్వారానే సాగునీరు అందించాల్సి ఉంది. జూన్‌లో వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పంటల సాగుకు ఇబ్బంది ఏర్పడే అవకాశముందని రైతులు వాపోతున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు కనీసం జెసిబితోనైనా కాలువను శుభ్రం చేయిస్తే ఈ రెండు గ్రామాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని వారు పేర్కొంటున్నారు. ఈ కాలువ కింద సుమారు 300 నుంచి 400 ఎకరాల్లో రైతులు పంటలను సాగుచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వెంటనే కాలువలోని చెత్తచెదారం తొలగించాలని, మరమ్మతు పనులు చేపట్టాలని రెండు గ్రామాల రైతులు కోరుతున్నారు.


సాగునీటి కాలువలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు


కాలువలో పేరుకుపోయిన చెత్తచెదారం

3 లక్షల 40 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

- సింగిల్ విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి


కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-లింగంపేట్

యాసంగిలో లింగంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఆదివారం నాటికి మూడు లక్షల 40 వేల 718 క్వింటాళ్ల ధాన్యం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్టు లింగంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కూచంపల్లి దేవేందర్ రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ.. లింగంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకారం పరిధిలో యాసంగిలో 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు 3 లక్షల 40 వేల 718 క్వింటాళ్ల ధాన్యం 2126 మంది రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశామన్నారు. ఇప్పటివరకు సహకార సంఘం పరిధిలో 13 సెంటర్లలో కొనుగోలు పూర్తి చేశామని వివరించారు.

కల్వరాల్‌లో బోనాల పండుగ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కల్వరాల్ గ్రామంలో ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. గ్రామంలో ఇంటికో బోనాల తీశారు. డప్పు వాయిద్యాలతో పోచమ్మ ఆలయం వరకు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వడ్ల కుప్పకు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-పిట్లం



వడ్ల కుప్పను ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండల కేంద్ర సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పెద్దకొడప్‌గల్ మండలానికి చెందిన సురేందర్ ద్విచక్ర వాహనంపై కల్హేర్ మండలం మాసన్‌పల్లి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలోని పిట్లం మండల కేంద్ర సమీపంలోని జాతీయ రహదారి 161పై ఉన్న ధాన్యం కుప్పను గమనించకుండా ఢీకొనడంతో బైక్ అదుపుతప్పి అక్కడికక్కడే మృతిచెందాడు.

కందకుర్తిలో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని కందకుర్తి గోదావరిలో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైందని రెంజల్ ఎస్సై ఈ సాయన్న పేర్కొన్నారు. మృతుడి వయస్సు సుమారు 40 నుంచి 45 సంవత్సరాల మధ్యన ఉంటుందని, మృతుడిని ఎవరైనా గుర్తిస్తే 8712659847 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. మృతుడు నీలిరంగు నిక్కర్ ధరించి ఉన్నాడని, కాగా.. మృతుడు ప్రమాదవశాత్తు గోదావరిలో పడి మృతి చెందాడా..? లేదా ఆత్మహత్యకు పాల్పడ్డాడా..? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'కాలువ'నే స్టేడియం

- పోచారం కాలువలో క్రికెట్ మ్యాచ్ ఆడిన విద్యార్థులు


క్రికెట్ ఆడుతున్న చిన్నారులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ప్రస్తుతం వేసవి సెలవు ఉండటంతో ఆయా గ్రామాలలో చదువుతున్న విద్యార్థులందరూ ఒక చోటికి చేరారు. 'అరే ఏం చేద్దాం రా..?' అని ఆలోచించుకునే లోపే ఒకరు క్రికెట్ ఆడదామా అని తెలపడంతో వాళ్ళందరూ కలిసి చక్కగా క్రికెట్ ఆడటానికి బ్యాట్, బాల్ తీసుకుని గ్రౌండ్‌కు బయలుదేరారు. దారిలో పోచారం ప్రధాన కాలువ కనిపించింది. పోచారం ప్రధాన కాలువలో పూర్తిగా నీరు ఎండిపోవడంతో క్రికెట్ ఆడటానికి ఇదే మంచి స్థలమని భావించి ఆట ప్రారంభించారు. ఆ దృశ్యాన్ని నవతెలంగాణ ఆదివారం క్లిక్ మనిపించింది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం బంజార గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒక్కచోట చేరి పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం తమకు పాఠాలు బోధించి, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.

గ్రామాల్లో పారిశుధ్యలోపం

నిలిచిపోయిన చెత్త ట్రాక్టర్లు.. అడుగడుగునా పేరుకుపోయిన చెత్తచెదారం

నవతెలంగాణ-లింగంపేట్

సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తవడంతో ప్రభుత్వం గ్రామాల్లో ఆయా శాఖలకు చెందిన అధికారులకు ప్రత్యేక అధికారుల బాధ్యతలు అప్పగించింది. దీంతో ప్రత్యేక అధికారులు నామ మాత్రంగా గ్రామపంచాయతీలను సందర్శించడంతో అడుగడుగునా చెత్తచెదారాం దర్శనమిస్తోంది. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం ఇలాగా ఉంటే ప్రజలకు సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు సోకే అవకాశాలు మేలుగా కనిపిస్తున్నాయి.


లింగంపేట్ నుంచి ఎల్లారెడ్డి వెళ్లే ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త

గ్రామ పంచాయతీల పరిధిలో చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించే చెత్త ట్రాక్టర్లు కేవలం గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకే పరిమిత మవుతున్నాయి. కొన్ని గ్రామపంచాయతీలో నామ మాత్రంగా చెత్త తొలగించినా.. మేజర్ గ్రామ పంచాయతీ చిన్న గ్రామపంచాయతీలో ఎక్కడ చెత్త అక్కడే అడుగడుగునా దర్శనమిస్తోంది. వాటిని తొలగించే నాథుడే కరువయ్యాడు. సంబంధిత ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ పాలనను నామమాత్రంగా పట్టించుకోవడంతో పనులు సక్రమంగా జరగడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.

కామారెడ్డి జిల్లాలో 526 గ్రామపంచాయతీలున్నాయి. ఈ గ్రామపంచాయతీలో పరిధిలో సర్పంచ్ పదవి కాలం పూర్తి కావడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారీగా ఆయా శాఖలకు చెందిన అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించింది. ప్రత్యేక అధికారులు పంచాయతీ పాలనను కొనసాగించే బాధ్యతను అప్పగించింది. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, ఇంటి పన్ను వసూళ్లు, నిర్మాణాలు, ప్రజాపాలన, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమం అధికారుల ఆధ్వర్యంలో చేయాల్సి ఉంది. ప్రత్యేక అధికారుల పాలన గాడి తప్పిపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో చెత్తచెదారాన్ని డంపింగ్ యార్డ్‌కు తరలించేందుకు చెత్త ట్రాక్టర్లను ప్రభుత్వం అందుబాటులో ఉంచినా.. ప్రస్తుతం చెత్త ట్రాక్టర్లు కేవలం గ్రామపంచాయతీ వద్దే ఉంటున్నాయి. కొన్ని గ్రామపంచాయతీలలో కార్మికులు కొద్దిమంది ఉన్నప్పటికీ మేజర్ గ్రామ పంచాయతీలో గ్రామపంచాయతీ కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులకే పరిమితమవుతున్నారు. కొన్ని గ్రామాల్లో రోడ్లపై వేసిన చెత్తను తీసివేసే నాథుడే కరువయ్యాడు. మరోవైపు వ్యాపారులు, హెూటల్లు, చికెన్ సెంటర్లు, గృహస్తులు, వివాహాలు విందులు చేసిన వ్యర్థ పదార్థాలు రోడ్డు పక్కన పడేస్తున్నారు. చెత్త తరలించే ట్రాక్టర్ లేకపోవడంతో రోడ్డు పక్కనే పడేస్తున్నారు. దీంతో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.

నిలిచిపోయిన చెత్త ట్రాక్టర్లు..

జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీ చెత్తను తరలించే ట్రాక్టర్లు నిధులు లేక డీజిల్ పోయలేక నడిపే నాథుడు లేక నిలిచిపోయాయి. దీంతో ఎక్కడ చెత్త అక్కడ దర్శనమిస్తుంది. జిల్లావ్యాప్తంగా 526 గ్రామ పంచాయతీల పరిధిలో గత ప్రభుత్వం చెత్తచెదారాన్ని డంపింగ్ యార్డ్‌లోకి తరలించేందుకు ప్రతి గ్రామపంచాయతీకి లక్షల రూపాయలు పెట్టి ట్రాక్టర్లు కొనుగోలు చేసింది. ఈ ట్రాక్టర్ల ద్వారా కొన్ని నెలలపాటు చెత్త చెదారం డంపింగ్ యార్డ్‌లోకి తరలించారు. ట్రాక్టరు మరమ్మతులు, డీజిల్, ట్రాక్టర్ కిస్తు చెల్లించడంతో గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు వాటికే పరిమితం కావడంతో కొన్ని గ్రామపంచాయతీలో ట్రాక్టర్లు మెయింటెనెన్స్ చేయలేక వృథాగా ఉంటున్నాయి. దీంతో గ్రామాల్లో చెత్త పేరుకుపోతుంది. ప్రధాన రహదారులకు ఇరువైపులా గ్రామస్తులు చెత్తను పారేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో వర్షాలు పడితే చెత్తాచెదారం కుళ్ళిపోయి దోమలు వ్యాపించి ప్రజలు విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించి గ్రామాల్లో పరిశుభ్రతకు పాటుపడాలని ప్రజలు కోరుతున్నారు.


లింగంపేట్ మండల కేంద్రంలో పేరుకుపోయిన చెత్తచెదారం

నేడు కేంద్ర ప్రభుత్వం అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ రాక

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సోమవారం రానున్నట్టు ఎం.పి.డి.ఓ సంతోష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పథకాలను ఆయన సందర్శించనున్నట్టు పేర్కొన్నారు.

చందూర్‌లో రేణుక ఎల్లమ్మ జాతరకు సిద్ధం

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండల కేంద్రంలో ఈ నెల శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు గ్రామ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేంది. 21న మంగళవారం అమ్మవారి కళ్యాణం, 22న బుధవారం షీడీ (రథం), 23న గురువారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

అడ్డుదారిగుండా అక్రమ రవాణా

- తెలంగాణ రాష్ట్ర ఆదాయానికి గండి

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రం మీదుగా అడ్డుదారి పెద్దతడగూర్ రోడ్డు గుండా మహారాష్ట్రకు అక్రమంగా ప్రతిరోజు పెద్ద సంఖ్యలో సిమెంటు లారీలు తరలివెళ్తున్నాయి. సిమెంటు వ్యాపారస్తులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కట్టవలసిన పన్ను ఎగ్గొట్టి అడ్డుదారిగుండా అక్రమ రవాణా జరపడంతో తెలంగాణ రాష్ట్ర ఆదాయానికి ప్రతిరోజు వేలాది రూపాయల గండీ పడుతుంది.

ఈ అడ్డు దారి గుండా ప్రతిరోజు పెద్ద సంఖ్యలో సిమెంటు లారీలు మహారాష్ట్రకు తరలి వెళ్తున్నాయి. ఒక్క సిమెంట్ లారీలే కాకుండా ఇతర వస్తువులకు చెందిన లారీలు ఈ అడ్డుదారి గుండా మహారాష్ట్రకు తరలివెళ్లడంతో రాష్ట్రప్రభుత్వానికి పన్ను రూపంలో రావలసిన ఆదాయానికి పూర్తిగా గండీ పడుతుంది. అడ్డుదారుల గుండా సరుకు రవాణా చేసే లారీల పట్ల తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ, ఆర్టీవో శాఖ నిఘా పెట్టకపోవడంతోనే రాత్రింబవళ్ల తేడా లేకుండా వందల సంఖ్యలో వాహనాలు వెళుతున్నాయి.


అడ్డుదారి గుండ వెళ్తున్న లారీ

తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మహారాష్ట్ర బార్డర్ ప్రాంతంలో వాణిజ్య పన్నుల శాఖ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు ఎత్తివేసినప్పటికీ రాష్ట్ర సరిహద్దులో ఆర్టీవో శాఖ అంతరాష్ట్ర చెక్‌పోస్టు పనిచేస్తుంది. ఈ చెక్‌పోస్టు గుండా వాహనాలు వెళ్లకుండా అడ్డుదారుల గుండా తరలి వెళుతున్నాయి. మద్నూర్ మండల కేంద్రానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో మహారాష్ట్రలోని నాగరాల మీదుగా మహారాష్ట్రకు వెళుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వాణిజ్య పన్నుల శాఖ, ఆర్టీవో శాఖల అధికారులు స్పందించి అడ్డుదారిపై పకడ్బందీ నిఘా పెట్టి రాష్ట్ర ఆదాయానికి గండి పడకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.